ట్రాప్...



దూరి నరసింహారెడ్డి

ట్రాప్...

# సంఘు సేవిక గారి తార్పుడు ఎవ్వారం

"స్త్రీలకు ఎప్పుడైనా మగవాళ్ల వల్ల ఏ మాత్రం అవమానం జరిగినా నిస్సంకోచంగా ఎడమకాలి చెప్పుతో సమాధానం చెప్పండి...మగ జాతిని సవాలు చేసేవిధంగా వుండాలి మన సంఘసేవ. అనాదిగా వస్తున్న ఆచారాలను...."

ఆడిటోరియం అంతా మారుమోగిపోయింది శాంతమ్మగారి కంచుకంఠం.

ప్రసంగానంతరం కూడా ఆడిటోరియం చప్పట్లతో మోగిపోతూనే వుంది. ఆమె ఆడిటోరియంలో అందరి మధ్యకు వచ్చి ఒక్కొక్కర్నీ పలకరిస్తోంది.

ఆమె సంఘసేవలో ఎంతో పేరు ప్రఖ్యాతులున్న వనిత, మహిళ, అతివ. ఆమె అంటే అందరికీ ఓ విధమైన గౌరవం.

మంచి ఎత్తు. దానికి తగినంత లావు–మంచి రంగు నవ్వితే చెవులదాకా సాగే నోరు–బుగ్గలపై చిన్న సొట్టలు– పెద్దబొట్టు.

"నమస్కారమండీ! నేను మీ అభిమానిని ఒకచిన్న ఆటోగ్రాఫ్ ప్లీజ్" అంది ఓ అందమైన అమ్మాయి. ఆ అమ్మాయిని చూడగానే తన మదిలో ఏవో ఆలోచనలు రేగినట్టు– అది బయట పడ కూడదన్న ఆరాటంతో క్షణంలో అణచుకుంది. పైకి మాత్రం అలాగా!" అని ఆటోగ్రాఫ్ ఇచ్చింది శాంతమ్మ.

మేడమ్! నేనొక్కర్తినే ఇంట్లో వుంటాను. అమ్మ నాన్న ముసలివాళ్లు. భర్త ఎక్కడో ఫారిన్లో వుంటాడు. నాకేమో పుస్తకాల పిచ్చి– మీ ఉపన్యాసం అంటే పడి చస్తాను" అంటూ గడగడా తన గురించి క్లుప్తంగా చెప్పింది. ఈ సంఘసేవిక దృష్టిలో పడాలన్న తపన ఆ అమ్మయిలో కొట్టొచ్చినట్టు కనపడింది. వివరాలు విన్న సంఘసేవికలో ఒక్క క్షణం పాటు మొహం వెలిగిపోయింది.

"ఇదిగోమ్మా! నా విజిటింగ్ కార్డ్–ఇంటికి రామ్మా. మీలాంటి ఉత్సాహవంతులైన యువతులతో చాలా మాట్లాడాలి" అంటూ ముందుకు సాగింది శాంతమ్మ.

కొద్ది దూరంలో ఓ ముగ్ధమనోహరి–కుదురుగా ఒద్దికగా కొంగు నిండుగా కప్పకుని ఓ అమ్మాయి అమాయకంగా భర్త ప్రక్కన కూచుంది. ఆ సంఘ సేవిక కదలికల్ని అబ్బురంగా గమనించసాగింది.

పేరు–సుధ.

దగ్గరకెళ్లింది. సుధ ప్రక్కన కూర్చున్న సత్యను పలకరించింది. సత్య ఓ ప్రముఖ దినపత్రికలో రిపోర్టర్గా పనిచేస్తున్నాడు. సత్య వినమ్రంగా లేచి ఆమెకు నమస్కరించాడు.

"సారీ! సత్యా! మీ మ్యారేజీకి రాలేకపోయాను" అంది శాంతమ్మ."

"ఆ ఫరవా లేదండీ! మీకు పరిచయం చేద్దామనే తీసుకొచ్చాను–ఈమే నా భార్య పేరు సుధ."

పరిచయం చేశాడు.

"తను ఎక్కడికీ వెళ్లదు మేడం–సిటీకి కొత్త. స్వచ్ఛమైన పల్లెటూరి వాతావరణంలో పెరిగింది" అన్నాడు.

"ఏమ్మా సుధా! జీవితంలో చాలా విషయాలు స్వయంగా తెలుసుకుంటే భయం దానంతటదేపోతుంది. నాతో రెండుసార్లు కన్సల్టింగ్ కోసం కూర్చున్నావంటే నీ బిడియం అంతా గాలికెగిరిపోతుంది" అంది నవ్వుతూ.

సత్య తన విజిటింగ్ కార్డ్ ఇచ్చాడు.


మరుసటిరోజు సత్య ఇంట్లో ఫోన్ మోగింది.

ఫోన్ రిసీవ్ చేసుకున్న సుధకు అవతలి సంఘ సేవిక గొంతు వినిపించి–

"24 గంటలు మీ ఆయన ఆఫీసు–రిపోర్టింగ్ అంటూ బయటే వుంటాడు–ఇంటిని పట్టించుకోడు కదా! జర్నలిస్టులు ఇంతేనమ్మా..." పూర్తవకముందే–

"లేదండీ! అలా ఏంకాదు. ఆయన ఉద్యోగం అలాంటిది. అయినా ఇవన్నీ తెలిసే పెళ్లి చేసుకున్న కదా!" అంది వినయంగా తన భర్తమీద నెగెటివ్ మాటలు వినడం ఇష్టంలేక.

ఇలా నీకు నువ్వే గిరిగీసుకుని బతకొద్దు సుధా! మూల కూర్చొని ఉండొద్దు. బాగా చదువు. ఎన్నో



కొత్త విషయాలు తెలుసుకో..ఉంటానమ్మ" అని ఫోన్ పెట్టేసింది శాంతమ్మ.

ఆ మరుసటిరోజు— మళ్లీ ఫోన్.

ఈసారి ఫోన్ రిసీవ్ చేసుకుంది —సత్య.

"చాలా థ్యాంక్సండీ! నిన్న ఫోన్ చేసారని చెప్పింది. తనతోనే మాట్లాడండి." అని ఫోన్ సుధకిచ్చాడు.

"పర్లేదు! మీ ఆయనకి అన్ని విషయాలు చెప్పినట్లున్నావ్. అదీ ఓ రకంగా మంచిదేలే అంది సంఘ సేవిక.

"అవును మేడం! నేను మనసులో ఏదీ దాచుకోను. అన్నీ ఆయనకు చెప్తాను..."

"ఓసి పిచ్చిదానా! నువ్వేమో ఇలా వున్నావ్. మీ ఆయన ఆఫీసులో పదిమంది అమ్మాయిలున్నారు. అందులో నిమ్మపండులాంటి కేరళ అమ్మాయి..." అని ఏదో చెప్తుండగానే వినడం ఇష్టం లేనట్లుగా ఫోన్ కట్‌చేసింది— కోపంగా సుధ.

కానీ కొంతసేపటికీ ఆమెలో ఏదో రకమైన భయం–దిగులు, ఆత్రం–ఉద్వేగం అన్నీ కలసి మనస్సును చిందరవందర చేశాయి. కాసేపటికి మళ్లీ ఫోన్ వచ్చింది. ఈసారి ఫోన్ ఓ అమ్మాయి చేసింది. కొత్తగొంతు. ఇంతకుముందెప్పుడూ విన లేదా గొంతు. అవతలి అమ్మాయి మాటలు విన్న సుధ మొహంలో రంగులు వేగంగా మారాయి. టెన్షన్ పెరిగింది.

మూడోరోజు భర్త ఆఫీసుకు వెళ్లగానే సుధనే ఆ సంఘ సేవకురాలుకు ఫోన్ చేసింది.


"మేడం! సారీ— నిన్న మీరు మాట్లాడుతుంటే ఫోన్ కట్‌చేశాను. తరువాత ఎంతో బాధపడ్డాను. నిన్న నాకు ఓ అమ్మాయి ఫోన్ చేసింది. ఆయన స్నేహితురాలట. ఏదేదో మాట్లాడింది. నాకేమో భయంగా, టెన్షన్‌గా వుంది."

"చూడు సుధా! నీవు కొన్ని విషయాల్లో అనుభవం తెచ్చుకోవాలి. ఉదాహరణకు 'సెక్స్' వుందనుకో—నీవు ఏం చేయాలంటే..." అర్థాంతరంగా ఆగి—

"ఇవన్నీ ఎందుకులే—రేపు ఇంటికిరా ఓసారి. నీతో కొన్ని విషయాలు పర్సనల్‌గా మాట్లాడాలి."

"అలాగేనండీ! వస్తాను" అంది సుధ.

మరుసటిరోజు.



సంఘసేవకురాలింటికి వెళ్లిన సుధను ఆమె చుట్టూ ఏడెనిమిది మంది అమ్మాయిలు ఉన్నారు.

"రామ్మ సుధా! నిస్సంకోచంగా రా! ఇది నీ ఇల్లే అనుకో" ఆహ్వానించింది ఆప్యాయంగా శాంతమ్మ.

తనకు తగలబోయే ఎదురు దెబ్బ తెలీదుగా! అమాయకంగా వెళ్లి ఆమె పక్కన కూర్చుంది.

అక్కడున్న ఇతర అమ్మాయిలంతా వెళ్లిపోయారు.

"ఎలా వున్నావ్! నీలాంటి వాళ్లు నేటి సమాజంలో ఎలా వుండాలన్న దాని గురించే మాట్లాడుకుంటున్నాం" దగ్గరగా కూర్చోబెట్టుకుని తలపై చేయివేసి జుట్టు నిమురుతోంది శాంతమ్మ.

ఆ స్పర్శ అదోలా వుంది సుధకు. కానీ ఆ విషయం చెప్పలేకపోయింది.

కాసేపు అమాట ఈమాట మాట్లాడిన తర్వాత కబుర్లలో కలిసిపోయింది.

"సుధా! నీ బెడ్‌రూం అనుభవాలు చెప్పవూ!"

ఊహించని ప్రశ్నకు ఆశ్చర్యపోయింది.

"నీ దగ్గర అందం వుంది–మాంచి ఫిగరుంది. వీటన్నిటికీ తోడు అవసరమైన బిడియం కూడా వుంది".

"అదే మైనస్ పాయింట్. దానికి విడాకులిచ్చేయ్" అని సుధ తొడపై తట్టింది.

"ఈ శరీరం శాశ్వతం కాదు–ఆత్మ శాశ్వతం. ఈ శరీరాన్ని సంతృప్తి పరిస్తేనే ఆత్మకు శాంతి–మన జీవితానికి పరమార్థం" వేదాంత ధోరణిలో మాట్లాడుతూ చేయి మెల్లిగా పైకి పోనిచ్చింది.

సుధలో మెల్లిగా మార్పు వస్తోంది.

తనకు తెలియకుండానే తనలో ఏదో జరుగుతోంది. ఆమె స్పర్శలో ఏదో శక్తి వుంది తనను తాను కంట్రోల్ చేసుకునే స్థితి కోల్పోయినట్టనిపించి–వెళ్దామనుకొని గడియారం వంక చూసింది.

"ఏమ్మా! మీ ఆయనొచ్చే టైం ఆయిందా?"

"ఏయ్ మేఘనా! సుధను కార్లో ఇంటి దగ్గర దింపిరామ్మా" అని, "సుధా! రేపు మిగతా విషయాలు మాట్లాడుకుందాం సరేనా" అంది.

మరునటిరోజు అనుకున్నట్లే మళ్లీ వెళ్లింది.

సుధ లోపలకు రాగానే.తాము చూస్తున్న టి.వి. ఆపేసింది– గభాల్న.

తృటికాలంలో టీవీ వంక చూసిన సుధకు ఇద్దరు అమ్మాయిలు నగ్నంగా కన్పించారు. కానీ గమనించనట్లే వుండిపోయింది.

"ఏం సినిమా మేడం అది" అడిగింది సుధ.

"ఓ – అదా! బి.ఎఫ్. అంటే బ్లూ ఫిలిం" సమాధానమిచ్చింది. ఊహించని రీతిలో సుధకు దగ్గరగా వెళ్లి తన భారీకాయంతో గట్టిగా కౌగిలించుకుంది సంఘసేవికురాలు. సుధకు ఉన్నట్టుండి అదోలా అయింది.

"సరసం ముందురోజుల్లా లేదు."

ఈ రోజుల్లో అమ్మాయిలే అబ్బాయిల మీదపడి రెచ్చగొడుతున్నారు. అదే ఈ బ్లూఫిల్మ్.

"మున్ముందు చూస్తుండు–ఇంకో పదేళ్లలో బి.ఎఫ్‌లు కూడా థియేటర్లలో వస్తాయి. కానీ చూసే వాళ్లుండరు. అంతా అడ్వాన్స్ అయిపోయింది. ప్చ్! ఏమిటో ఈలోకం– అసలు మనం ఎక్కడికి వెళ్తున్నాం." అంటూ వేదాంత ధోరణిలో మాట్లాడుతుంది శాంతమ్మ.

"ఏమ్మా! సుధా మీ ఆయనను మంచం మీద ఎప్పుడైనా సంతృప్తితో అభినందించావా?"

"ఛ! దానికీ అభినందనలు తెలపాలా మేడం?!

అనూహ్యంగా సంఘసేవిక సుధకు దగ్గరగా జరిగి గట్టిగా కౌగిలించుకుని నుదుటిపై మెత్తగా ముద్దు పెట్టింది.



అంతే! ఉన్నట్టుండి ఆ స్పర్శతో ఎక్కడికో తేలిపోతున్నట్టుగా అనిపించింది–తెలీని ఆ అనుభూతికి తనకే ఆశ్చర్యం వేసింది. అదేదో హిప్నాటిస్టిక్ కౌగిలిలా అనిపించింది.

ఇంకా తన దగ్గరగా అదుముకుంటూ ఎక్కెడెక్కడా తడుముతున్న ఆమె చేతుల్ని సుతిమెత్తగా వారిస్తూ..

"వద్దు మేడం– నాకు అదోలా వుంది" అని విడిపించుకోడానికి ప్రయత్నించింది. "నాకు అదోలా వుంది అన్నపదం పెదాల నుండి బయటపడ్డ మరుక్షణం ఎక్కడలేని విజయోత్సాహంతో సంఘసేవిక టీవీ రిమోట్ ఆన్ చేసింది.

ఇద్దరు ఆడవాళ్లు సంభోగిస్తున్న దృశ్యాలు మొదలయ్యాయి టీవీలో. మూల్గులూ, అరుపులూ రసరమ్యంగా వుంది ఆ సీను. ఇక్కడేమో సుధా, సంఘసేవికల లైవ్‌షో మొదలయ్యింది.

ఇలాంటి లెస్బియన్ సంభోగ తృప్తికి సుధ మెల్లిగా అలవాటు పడిపోయింది. అది లేకుండా ఉండలేని పరిస్థితి వచ్చింది.

దాంతోపాటు 'మందు' కూడా అలవాటయ్యింది. రోజూ భర్త ఆఫీసుకు వెళ్లగానే సుధ సంఘసేవిక ఇంటికి వచ్చి గడిపేది.

ఓ రోజు మధ్యాహ్నం ఇంటికి ఫోన్ చేసిన సత్యకు ఫోన్ ఎవరూ రిసీవ్ చేసుకోలేకపోవడంతో సాయంత్రం మామూలుగా ప్రశ్నించాడు.

"మధ్యాహ్నం ఫోన్ చేశాను. ఎక్కడికైనా బయటకు వెళ్లావా" అని.

"అవును–ఏం? నేను బయటకు ఫ్రెండ్స్ దగ్గరికి వెళ్లకూడదా?" అని ఎదురు ప్రశ్నవేసింది.

కానీ ఆ అమాయక రిపోర్టర్ ఊళ్లోని వాళ్లందరి వార్తలు సేకరించి వెలుగులోకి తెస్తాడు. సుధ సమాధానం వెనుక ముసుపటికి ఇప్పటి సమాధానంలో తేడా గమనించలేదు.

కాకపోగా, తన భార్య కూడా నగర జీవితంలో కలిసిపోయినందుకు సంతోషించాడు. అదివాడి దౌర్భాగ్యం!

ఇలా ఫోన్‌చేసి అందమైన అమ్మాయిల్ని సెక్స్ వలలో పడేసే సంఘసేవిక సుధను పరాయి మగాళ్ల వద్దకు వెళ్లేలా చేసింది.

ఓసారి సంఘసేవిక ఇంట్లో జరిగే జిన్‌పార్టీలో సుధ–సంఘసేవిక బెడ్రూంలో మంచంమీద కూర్చున్నారు.

సరాసరి వాళ్లరూంలోకి ఓ మధ్య వయస్కుడు వచ్చాడు. సూట్ అవీ చూస్తే అతనో పెద్ద పారిశ్రామికవేత్త అని. సరాసరి వచ్చి ఇద్దరి మధ్య మంచంపై కూర్చున్నాడు. ఆయన్ని చూడగానే– "అరరే సడన్‌గా ఎలా మాపై కరుణ కలిగింది ఎలా గుర్తొచ్చాం" అంది శాంతమ్మ.

ఇంతలో సుధ "ఎక్స్‌క్యూజ్‌మీ" అంటూ లేవబోయి తాగిన మైకంలో వుందికదా! కాళ్లు తడబడి అతనిమీద పడింది. అదే అదునుగా సుధకో ముద్దు పెట్టాడు. తనూ అతన్ని ముద్దు పెట్టుకుంది.

"ఉండండి! జ్యూస్ తీసుకొస్తాను" అంటూ లేనిపని కల్పించుకుని బయటకు వెళ్లింది సంఘసేవిక. జ్యూస్ తెచ్చేలోపల సదరు పెద్దాయన సుధను జ్యూస్‌లా తాగి అలసి సొమ్మసిల్లి పడుకున్నాడు.

డబ్బున్నవాళ్ళు, అధికారులు, వి.ఐ.పి.లకు ఇలా అమ్మాయిలను సప్లై చేస్తుంటుంది సదరు సంఘసేవిక. అన్నీ లావాదేవీలు మొబైల్ ఫోన్‌మీద జరుగుతుంటాయి. అంతెందుకు కారు వెళుతుండగా కులాసాగా అమ్మాయిల్ని అనుభవించడానికి వీలయ్యే ఇంపోర్టెడ్ 18 కారు కూడా ఉంది మన సంఘసేవిక వద్ద.

అప్పుడప్పుడూ జనం కోసం, కొత్త కొత్త అమ్మాయిల కోసం మీటింగులు పెట్టి మగజాతిని అలా కొన్ని తిట్లు తిట్టి చప్పట్లు కొట్టించుకుంటుంది.

ఆ సభలో ఇంతకుముందు నలిగిపోయి జీవితాన్ని వ్యర్థం చేసుకున్న అమ్మాయిలు తమ వంతు కృషిగా పులుముకున్న నవ్వుతో చప్పట్లు కొడతారు.

ఇలా మోసపోయిన అమ్మాయిల కన్నీటిగాథలు ఎన్నో వున్నాయి. నగర జీవితంలో వున్న ఇలాంటి పాడు జీవితాల నుండి తప్పించుకోవాలంటే...

ఈ డేంజరస్ జోన్‌కు దూరంగా వుండడమే మార్గం.